VISALAANDHRA VIJAYAWADA Phone No 376

ప్రకటన
[illegible]
ఎగ్రికల్చరల్ & ఇండస్ట్రియల్ ఏజెన్సీస్,
[illegible]

విశాలాంధ్ర

7 సంపుటి] విజయవాడ • మార్చి 9 1959 • సోమవారం | సంచిక 346

1 పేజీలు 6 నయాపైసలు [illegible]

Iris Inks for PENS IN FIVE COLOURS
ఐరిస్ సిరాలు
[illegible]
Research Chemical Laboratories,
Madras-4, Bangalore-3, New Delhi-1.
RECHLAB'S Iris INK

స్వార్థపరవర్గాలకు క్రమేణా తావులేకుండా పోవలసిందే!

భారత వాణిజ్యమండలి వార్షిక సమావేశంలో ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

ఇందుకు "బాధారహితమైనమార్గం" కనిపెడదామని పెట్టుబడిదార్లకు సూచన

"కోటి విప్లవాలకైనా సిద్ధపడతా, కాని ..."

న్యూఢిల్లీ, మార్చి 7

"కోటి విప్లవాలు వచ్చినా సరే [illegible] చేయనుగాని ఈ దేశంలో కోటానుకోట్ల జీవిత [illegible] అలమటించుచూ వుండటం [illegible] నేను సహించలేను" అని ప్రధాని నెహ్రూ నేడిక్కడ ఉద్ఘాటించారు.

భారతవాణిజ్యమండలి వార్షిక సమావేశంలో ప్రధాని నెహ్రూ మాట్లాడుతూ సహకార వ్యవసాయం సమితి వ్యవసాయానికి, ఆ పదువాత కమ్యూనిజానికి దారి తీస్తుందని భయపడుతున్న వారిని దృష్టిలో వుంచుకొని స్పష్టంగా అన్నారు.

నాగపూర్ కాంగ్రెసు తీర్మానాలను ఆయన సమర్థించుతూ మాట్లాడారు.

మన దేశంలో వ్యవసాయంమీద ఆధారపడే కోటానుకోట్ల [illegible] శాశ్వతంగా దారిద్ర్యంలో వుండే భవిష్యత్తును తాను [illegible] కూడా ఆయన చెప్పారు.

"స్వార్థపరవర్గాలు క్రమేణా [illegible] లేకుండా పోవడం తప్పదు. కోటానుకోట్ల ప్రజల అభివృద్ధికి అడ్డుగావున్నది అది ఏదైనా, లేక వారికి [illegible] నశించి పోవలసిందే" అని ప్రధాని [illegible] స్పష్టంగా తెలియజేశారు.

నేడిక్కడ [illegible]భవనంలో భారత వాణిజ్యమండలి వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రధాని నెహ్రూ ప్రసంగించారు.

"స్వార్థపరవర్గాలు పోయేందుకు బాధారహితమైన పద్ధతి నేదయినా మనం కనుగొందాం. అయితే ఆ వర్గాలు పోవలసినమాట మాత్రం నిజం. ఇది కేవలం నా ఒక్కడి అభిప్రాయం మాత్రమేకాదు. ప్రపంచం నేడున్న పరిస్థితులలో ఇది తప్పనిసరి విషయం" అనికూడా శ్రీ నెహ్రూ అన్నారు.

అయితే ఏమాత్రం బాధలేకుండా ఏదీ జరగదనికూడా ఆయన అన్నారు.

దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సహకార వ్యవస్థ అవసరమని శ్రీ నెహ్రూ అన్నారు. వాణిజ్యమండలి అధ్యక్షుడు తన ప్రసంగంలో అలాంటి వ్యవస్థను వెలిబుచ్చినందుకు [illegible]

[illegible]

తెలంగాణా పంచాయితీ ఎన్నికలు

పార్టీగా కాంగ్రెస్ పోటీ చేయదట

హైదరాబాదు, మార్చి 7

[illegible]

వీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అయినా పార్టీ టిక్కెట్టుపై అభ్యర్థులను నిలబెట్టి గోరితే అందుకు [illegible] ఒక్క కమిటీని [illegible] చింది.

[illegible] రూపొందించే సందర్భంలో భారత వాణిజ్యమండలి సలహాను తప్పకుండా తీసుకోగలమని ఆయన వాణిజ్యమండలి అధ్యక్షునికి వాగ్దానం చేశారు.

ప్రధాని నెహ్రూ తన ప్రసంగంలో [illegible] ప్రపంచంలో భావాలు కూడా మారిపోతూనే విషయాన్ని [illegible] మనం పోతూ వుంటాం. పరిస్థితులు మారిపోతాయి. వాటితోపాటు మనం కూడా మారి పోతూ వుంటాం. కాని [illegible]

[illegible] ద్రవ్యం కోరతను పూడ్చుకోవడమే గాక విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి యత్నించాలన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంచే ప్రజల సొమ్ము బిర్లాలకు ధారాదత్తం!

శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వెల్లడి

[విశాలాంధ్ర విలేఖరి]

హైదరాబాదు, మార్చి 7

నిజామాబాద్ ప్రభుత్వ ఫ్యాక్టరీలో తయారవు తున్న పవర్ ఆల్కాహాలును, సర్సిల్క్ ఫ్యాక్టరీ మేనేజింగు ఏజంటు అయిన బిర్లా కంపెనీకి అతిచౌకగా ఇవ్వడానికి పూర్వపు హైదరాబాదు కాంగ్రెసు ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం గురించి నిన్న శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి బయటపెట్టారు.

ఆల్కాహాల్ సాధారణ మార్కెట్‌లో 1-8-0 నుండి 1-12-0 వరకు అమ్ముతూంటే బిర్లాకు 0-14-0 లకే యివ్వడానికి ఈ ఒప్పందంలో అంగీకరించారనీ, పైగా ఈ ధరను ఉత్తరోత్తరా హెచ్చించడానికిగాని, లేదా ఈ ఒప్పందాన్ని మార్చడానికిగాని లేదా రద్దు చేయడానికిగాని ప్రభుత్వానికి అధికారంకూడా లేనివిధంగా ఈ ఒప్పందం వున్నారనీ, సంజీవరెడ్డిగారు తెలియజేశారు.

పత్రికలు [illegible] చర్చకు సమాధానం చెబుతూ ముఖ్యమంత్రి పైవిషయాలను తెలియజేశారు.

పూర్వపు హైదరాబాద్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాములో ఈ ఒప్పందం జరిగింది గనుక దీనికిగల బాధ్యతను, అప్పటి మంత్రివర్గంలో వున్న డాక్టర్ చెన్నారెడ్డిపై మోపుటకు శ్రీ సంజీవరెడ్డి యత్నించారు. ఈ ఒప్పందంలోంచి బయటపడటానికి ఏ విధంగానూ వీలులేదని న్యాయశాఖ చెప్పినట్లుకూడా ముఖ్యమంత్రి వెల్లడించారు.

[illegible] కంపెనీలు [illegible] యివ్వరాదని డాక్టర్ చెన్నారెడ్డి అంతకుముందు చేసిన సూచనను శ్రీ సంజీవరెడ్డి ఎదురుతిప్పి "ఈ సూచనను చెన్నారెడ్డిగారు ఏడు సంవత్సరాల క్రితం తాను మంత్రిగా ఉన్నప్పుడు చేసివుంటే బాగుండేదని" అన్నారు.

ప్రభుత్వ వాటాలున్న పరిశ్రమలన్నింటిలోనూగల ప్రభుత్వ ప్రతినిధులకు అటువంటి విరాళాలను వ్యతిరేకించవలసిందిగా తాను ఉత్తర్వు చేసినట్లు సంజీవరెడ్డిగారు తెలియజేశారు.

[illegible]

'పరిశ్రమల నిర్వహణ ప్రైవేటు యజమానుల చేతుల్లో పెట్టబోము'

శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

హైదరాబాదు, మార్చి 7

[illegible]

యుద్ధం అనివార్యం కాదనే కమ్యూనిస్టు నాయకులవిశ్వాసం

కృశ్చేవ్

లీప్జిగ్, మార్చి 7

"ప్రపంచ పరిస్థితి బాగా వుంది. యుద్ధం అనివార్యంకాదు అని కమ్యూనిస్టు నాయకుల విశ్వాసం" అని నేడిక్కడ హాల్ రూంలో జరుగుతున్న అఖిలజర్మనీ కార్మిక మహాసభకు వచ్చిన 1400 మంది ప్రతినిధుల నుద్దేశించి సోవియటు ప్రధాని కృశ్చేవ్ ప్రసంగించారు.

"అయితే, కొత్తయుద్ధం వచ్చిందా పెట్టుబడిదారీ విధానం పతనమవటం తథ్యం" అని కూడా కృశ్చేవ్ హెచ్చరిక చేశారు.

కృశ్చేవ్ ఇంకా ఇలా అన్నారు:

"విన్‌స్టన్ చర్చిల్ ప్రచ్ఛన్న యుద్ధపు మనిషి. వ్యతిరేకి అయినా సమర్థుడు. తెలివితేటలుగల దొంగ రాజకీయవేత్త"

"జర్మనీ విషయంలో రెండుపక్షాలూ లొంగుబాటుకు తయారుగా లేవు.

[illegible] అలిసిపోయిందని కాదు. తోడేళ్ళకు ఆకలి ఎక్కువగానేవుంది. కాని నేటి పరిస్థితులు వేరుగా వున్నాయి."

లీప్జిగ్‌లో జరిగిన మరొక సన్మాన సభలో మాట్లాడుతూ కృశ్చేవ్ యిలా అన్నారు:

కమ్యూనిస్టు దేశాలతో వర్తకంచేయకూడదని పాశ్చాత్యదేశాలు పెట్టుకొన్న విధానం దివాళా కోరుదని తేలిపోయింది. సోవియట్ - అమెరికా వాణిజ్యం ఆ రెండు దేశాలలో ఉద్యోగవసరులకు సహాయకారిగా వుంటుంది. అమెరికన్ కార్మికుడు పనిలేకుండా ఊరికే ఉండేకంటే ఉపయోగమైన పనిచేయడానికి సిద్ధపడతాడనే నా అభిప్రాయం."

ఉపన్యాసం అయిపోయిం తర్వాత ఒక ఫోటో గ్రాఫర్‌ని చూపిస్తూ కృశ్చేవ్ యిలా అన్నారు:

"నేను గ్లాసు ఎత్తిన ప్రతిసారీ అతను నన్ను ఫోటో తీస్తున్నాడు. అలాంటిపనికే అతనికిడబ్బిస్తున్నారు. నేను ఎంత తాగుతానా అని అమెరికన్లు ఎప్పుడూ అంచనా వేస్తూనే వుంటారు. ఆ పనిని ఇక వదలిపెడతారనుకుంటాను. ఓడ్కా అదేపనిగా తాగడం నా కిష్టం లేదని కమ్యూనిస్టుందరికీ తెలుసు."

"కొన్ని బలహీనతలు వున్నా గొప్పవాడు గొప్పవాడే" అని కృశ్చేవ్ అన్నారు.

కేరళలోని పెరియార్ [illegible] వినోదకేంద్రాన్ని చూసి సోవియట్ ప్రభుత్వ ప్రతినిధివర్గం తిరిగి తిరువనంతపురం చేరింది.

హంగరీ సాయంతో విద్యుచ్ఛక్తి పరికరాల ఫ్యాక్టరీ

ఎర్నాకుళం, మార్చి 5

విద్యుచ్ఛక్తి పరిశ్రమలకు అవసరమైన [illegible] ఫ్యాక్టరీ నొకదాన్ని భారతదేశంలో నెలకొల్పే విషయంపై భారత - హంగరీ ప్రభుత్వాల మధ్య ప్రస్తుతం సంప్రతింపులు జరుగుతున్నాయని భారతదేశంలోని హంగరీ రిపబ్లిక్ రాయబారి ఆర్పాద్ థామస్ నేడిక్కడ తెలిపారు.

కేంద్ర బడ్జెట్ ముందుగా వెల్లడి

లోక్‌సభలో శ్రీయస్.యమ్. బెనర్జీ తీర్మానం

న్యూఢిల్లీ, మార్చి 6

కేంద్రబడ్జెట్‌కు సంబంధించిన పత్రాలు ముందుగానే బయటపడినాయని, ఈ విషయమై చర్చించాలని లోక్‌సభలో నేడు స్వతంత్ర సభ్యుడు శ్రీ యస్. యమ్. బెనర్జీ (యు. పి.) ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ ఈ విషయమై మాట్లాడుతూ సభాహక్కులకు భంగంకలిగినదీ లేనిదీ చూడాలనీ, శ్రీ బెనర్జీనుండి ఒక లేఖ, ఫోటో అందినదనీ, ఆ విషయమై పరిశీలించి సోమవారంనాడు తన రూలింగ్‌ను యివ్వగలనని తెలియజేశారు.

లోక్ సభకు శ్రీమత్తయ్ క్షమాపణ

న్యూఢిల్లీ, మార్చి 6

ప్రధానమంత్రి మాజీ అంతరంగిక కార్యదర్శి శ్రీ మత్తయ్ తన రాజీనామాలో వెలిబుచ్చిన విషయాలకు విచారం వెలిబుచ్చినందున ఆయనపై యింకా ఎలాంటి చర్య తీసుకోనవసరం లేదని లోక్‌సభ [illegible] కమిటీ [illegible]

[illegible]

మంత్రి పదవికి శ్రీ వి. బి. రాజు రాజీనామా

హైదరాబాదు, మార్చి 7

[illegible]

పంచాయితీ ఎన్నికలను తారుమారుచేసేకుటిలయత్నం

నల్లగొండజిల్లాలో కాంగ్రెస్ నాయకుల దుష్ప్రచారం, దౌర్జన్యం, దమననీతి

పార్లమెంటు సభ్యులు శ్రీ దేవులపల్లి వెంకటేశ్వరరావుగారి ఖండన

నల్లగొండ, మార్చి 7

నల్లగొండ జిల్లాలో పంచాయితీ ఎన్నికలు రానున్నవి దుష్ప్రచారంచే, [illegible] పోలీసు జలాలను [illegible]

[illegible]

కాంగ్రెసువాదులు ప్రత్యక్షంగానో పరోక్షంగానో ప్రోత్సహించినవేనని నేను మరోసారి ఉద్ఘాటించుచున్నాను. [illegible] ప్రభుత్వ అధికారులు అధికార పార్టీ అయిన కాంగ్రెసు పార్టీకి లొంగిపోయి, ఈ సంఘటనలకు కమ్యూనిస్టులతో సంబంధం వున్నదనే తప్పు నిర్ణయానికి వచ్చినందుకు విచారిస్తున్నాను.

"నవాబ్‌షాహీ" పరిపాలన

[illegible] సంవత్సరం నుండి [illegible], వ్యవసాయకూలీలు, [illegible]

[illegible]

అమెరికాకు ఇండియా గట్టి హెచ్చరిక చేయడం అవసరం

భారత ప్రభుత్వానికి కమ్యూనిస్టుపార్టీ సెక్రటేరియట్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 6

పాకిస్తాన్, ఇరాన్, టర్కీలతో అమెరికా వేరువేరుగా చేసుకొన్న సైనిక ఒడంబడికలపట్ల తన తీవ్రమైన ఆందోళనను వెలిబుచ్చుతూ భారతకమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి [illegible]

[illegible]

ఈ సైనిక సంధిపట్ల ప్రధాని నెహ్రూ, భారత ప్రభుత్వము అవలంబించుతున్న [illegible] తన ఆశ్చర్యాన్ని వెల్లడించారు.

తీవ్రమైన ప్రమాదం ఏర్పడినప్పుడు కూడా శ్రీ నెహ్రూ ఇలాంటి ఉపేక్షాభావాన్ని, నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం అనుచితంగా వున్నదన్నారు. అమెరికా సైనిక సహాయం చేయకపోతే పాకిస్తాన్ పాలకవర్గం భారతదేశంపై ఈవిధంగా రంకెలు వేయగలదనిగానీ, సరిహద్దు దాడులను జరపగలదనిగానీ శ్రీ నెహ్రూ నిజంగానమ్ముతున్నారా

అని ప్రశ్నించారు.

అమెరికా పాకిస్తాన్‌కు చేస్తున్న సైనికసహాయం భారతదేశానికి వ్యతిరేకంగా ఉపయోగించబడదని అమెరికా యిస్తున్న హామీకి [illegible] సంతృప్తి పడరాదని ఆయన వివరించారు.

ఈ ఒడంబడిక నిజ స్వభావాన్ని పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ బేగ్ బయటపెట్టారు. ఎక్కడనుండి వచ్చే దాడికైనా ఈ సంధి రక్షణగా వుండగలదని అత [illegible]

[illegible]

కేంద్ర సోషలిస్టు పార్టీ నుండి ఆంధ్ర శాఖ తెగతెంపులు?

హైదరాబాద్, మార్చి 8

ఏప్రిల్‌లో, ఆంధ్ర ప్రదేశ్ సోషలిస్టుపార్టీ మహాసభ జరిగినపుడు, అఖిలభారత సోషలిస్టుపార్టీ నుండి, ఆంధ్రశాఖ విడిపోయే విషయం ఆలోచించబడుతుందని సోషలిస్టు నాయకులు శ్రీ బి. యస్. మహాదేవసింగ్ పత్రికల వారితో చెప్పారు. (వి. వి.)

విశాలాంధ్ర

సోమవారం 9-3-1959

అమెరికన్ సామ్రాజ్యవాదుల అభూయిత్వం

"దురాక్రమణ" జరిగిన పక్షంలో ఆయుధాలతోనూ, సేనలతోనూ తరలివచ్చి ఆదుకునేందుకు వీలుగా పాకిస్తాన్, ఇరాన్, టర్కీలతో విడివిడిగా అమెరికన్ సామ్రాజ్యవాదులు పరస్పర సైనిక సహాయ ఒప్పందాలు చేసుకున్నారు.

"దురాక్రమణ" అనే పదానికి అర్థం ఏమిటని కరాచీలో, ఢిల్లీలో, వాషింగటన్‌లో తర్జన భర్జనలు సాగుతున్నాయి. "దురాక్రమణ"కు అర్థం ఐసెన్‌హోవర్ సూత్రంలో చెప్పబడినట్లు "కమ్యూనిస్టు దురాక్రమణ" అని. అమెరికన్ రాయబారి ఢిల్లీలో ప్రధాన మంత్రికి వివరించ ప్రయత్నించాడు. కాగా పాకిస్తాన్ విదేశాంగ శాఖ కార్యదర్శి "దురాక్రమణ" అంటే దురాక్రమణేననీ, దాన్ని ఏ దేశం చేసిందనే దాంతో నిమిత్తం లేదనీ ఒకటికి రెండుసార్లు ప్రకటించారు. ఒకవేళ అమెరికా ఒడంబడికలో వున్న దానికి భిన్నంగా వ్యాఖ్యానం చేసినా చెల్లదన్నారు. కాగా వాషింగ్టన్ నుంచి వచ్చిన అధికార ప్రకటన భారతదేశానికి గల అనుమానాన్ని నివృత్తి చేయక పోగా బలపర్చుతోంది. ఆ ప్రకటనలో నైనా "దురాక్రమణ" అనే పదం కమ్యూనిస్టు దురాక్రమణకే వర్తిస్తుందని ఎక్కడా లేదు. పైగా భారతదేశం [illegible]క్రమణ జరిపితే ఏమి [illegible] ఇప్పుడు చెప్పలేమని అమెరికా ప్రభుత్వం [illegible]ంది.

అసలు యిది వ్యాఖ్యానాల సమస్యగాదు. భారత పాకిస్తాన్‌ల మధ్య జరిగే తగాదాలకూ, పరిస్థితులు విషమిస్తే వచ్చే యుద్ధానికీ ఈ ఒడంబడిక వర్తించదనేది అమెరికా భావం అయితే అటువంటి స్పష్టమైన భాషనే ఆ ఒడంబడికలో ఎందుకు వాడలేదు? పాకిస్తాన్ సైనిక ప్రభుత్వం ఇష్ట మొచ్చినట్లు వ్యాఖ్యానించుకోవడానికి అవకాశం ఎందుకు వదలింది!

వ్యాఖ్యానాలతో నే సంతృప్తి పడదలిస్తే యీ సైనిక ఒప్పందం "దురాక్రమణ" దారులకు వ్యతిరేకంగా ఉద్దేశింపబడినది గనుక, భారతదేశానికి దురాక్రమణ చేసే తలంపు ఏకోశానా లేదు గనుక మనకు వచ్చిన చిక్కేమీ లేదనీ సంతృప్తి పడవచ్చు.

పాకిస్తాన్, టర్కీ, ఇరాన్‌లకు చుట్టూ ఏ దేశాలనుంచి దురాక్రమణ జరిగే ప్రమాదం ఏమీ కనపడదు. అయినప్పుడు యీ దేశాలు అమెరికా సహాయాన్ని ఎందుకు అర్థించాయి? ఎందుకు అమెరికా ఆ సహాయాన్ని అందించడానికి [illegible]న్నది? ఐసెన్‌హోవరు పథకం చెప్పినట్లు "ప్రత్యక్షంగా గాని, ప్రచ్ఛన్నంగా గాని జరిగిన కమ్యూనిస్టు దురాక్రమణనుండి [illegible] మాపియాను రక్షించడానికే యీ ఒడంబడికలు ఉ[illegible] బడితే ఆ వ్యాఖ్యానా[illegible]

[illegible] ప్రచ్ఛన్నవాదిని ఎది [illegible] ఇరాక్‌లో తిరుగుబాటు జరిగిన మరోక్షణాను "ప్రచ్ఛన్న దురాక్రమణ"ను ఎదిరించే పేరిట లెబనాన్‌లో అమెరికా సేనలు దిగాయిగదా!

కాశ్మీర్ సమస్యపైనో, మరొక సమస్యపైనో భారతదేశానికి "దురాక్రమణ" అనేది అన్వయింపచేస్తూ అమెరికా వ్యాఖ్యానం చేయదనే [illegible]? కమ్యూనిస్టు దేశాలు ఆయా సమస్యల్లో భారతదేశానికి సానుభూతిగానూ, అండగానూ వున్నాయి గనుక "ప్రత్యక్షంగా" కాకపోయినా "పరోక్షంగా" అది కమ్యూనిస్టు దురాక్రమణే నని నామకరణం చేయడానికి సామ్రాజ్యవాదులు నాలుక అడ్డేమున్నది?

అమెరికన్ సామ్రాజ్యవాదులు యీ ద్వంద్వార్థాలు వ్యాఖ్యానాలు యిచ్చుకోవడానికి వీలైన పదజాలాన్ని ఒప్పందాలలో వాడుతున్నది లోతుపాతులు తెలియకగాదు. అవసరమైన వ్యాఖ్యానం చేసుకొని పాకిస్తాన్ సైనిక నియంతృత్వం బ్రతకడానికీ, దేశంలో ప్రజాస్వామిక శక్తులను అణచివేయడానికీ యీ అవకాశాన్ని యిస్తోంది. మరోవైపు భారతదేశం మెడపై ఈ "డెమాకిల్స్" కత్తిని వేళ్ళాడగట్టి వుంచుతోంది.

పాకిస్తాన్‌కి ఆయుధాల సహాయం, భారతదేశానికి ఆర్థిక సహాయమూనా! సైనిక ఉద్రిక్త వాతావరణానికి ఒకవైపున సమిధలు వేస్తూ మరోవైపు జాతీయ పునర్నిర్మాణానికి దోహదమివ్వడమూ! ఏమిటీ ద్వంద్వనీతి? భారతదేశం జాతీయ పునర్నిర్మాణం వైపు గాక సైనిక సన్నాహం వైపు మరలడానికీ, సమానస్వాతంత్ర్య హోదాతో గాక సామ్రాజ్యవాదులపై ఆయుధాల కొరకు ఆధారపడే దేశంగా దాన్ని మార్చడానికీ అమెరికన్ సామ్రాజ్యవాదులు ఉద్దేశపూర్వకంగా ఆడుతున్న ప్రమాదకర నాటకమే యిది.

ఒక్క భారతదేశం విషయంలోనేగాదు. ఈ సైనిక ఒప్పందాలు పశ్చిమాసియా స్వాతంత్ర్య పోరాటాలకు వ్యతిరేకంగా చేసుకోబడినాయి. ఆఫ్గనిస్తాన్ స్వాతంత్ర్యాన్ని కబళించడానికి ఉద్దేశించబడినాయి. ఈజిప్ట్, ఇరాక్‌లలో వలె టర్కీ, పాకిస్తాన్, ఇరాన్‌లలో కూడా సామ్రాజ్యవాదుల తాబేదారు ప్రభుత్వాలు [illegible] ప్రజాస్వామ్య [illegible] ప్రయత్నాలే యివి. ఆ యా దేశాల అంతర్గత వ్యవహారాలను [illegible] సామ్రాజ్యవాదుల [illegible]

[illegible]

ఆంధ్ర శాసనసభలో
వారం వారం

ఈ వారం ఆంధ్ర శాసనసభలో బడ్జెటుపై సాధారణ చర్చ సాగింది. [illegible]

[illegible]

కార్మికుల పట్ల ప్రభుత్వ వ్యతిరేకత

శాసనసభలో శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారి విమర్శ

(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాద్, మార్చి 7

నైనిటాల్ లేబర్ కాన్ఫరెన్సు నిర్ణయాలను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సమ్ముతోయటానికి ప్రయత్నిస్తోందని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు నిన్న శాసనసభలో నగాశ్యంగా విమర్శించారు.

కార్మికశాఖ పద్దుపై ప్రతిపక్షం పక్షాన చర్చను ప్రారంభిస్తూ ఈ నిర్ణయాలు చేయడంలో ఆంధ్రప్రభుత్వం కూడా ఒక భాగస్వామిగానే ఉందని శ్రీ వెంకటేశ్వర్లుగారు అన్నారు.

[illegible] ఉత్పత్తి ఇంత తక్కువగా ఎందుకు ఉందో మంత్రి పరిశీలించాలని అన్నారు. ఉత్పత్తి పెరిగినప్పుడు, అదే సమయంలో ధరలు పెరిగినప్పుడు, వేతనాలు ఎందుకు పెంచరో అర్థం కావడం లేదని వెంకటేశ్వర్లుగారు అన్నారు. ఇంకా ఇలా అన్నారు:

"వేతనాలు నిర్ణయించేటప్పుడు కార్మికుల అవసరాలు ప్రాతిపదికగా చూడాలని నైనిటాల్ మహాసభ నిర్ణయించింది. [illegible]

[illegible]

పారిశ్రామిక ట్రిబ్యునల్

ప్రస్తుత పారిశ్రామిక ట్రిబ్యునల్ కాలపరిమితిని పొడిగించారు. ఈ ట్రిబ్యునల్ కార్మికులకు వ్యతిరేకంగా తీర్పులివ్వడం మామూలుగా జరుగు[illegible]

[illegible]

వ్యవసాయ కార్మికుల వేతనాలు

[illegible]

శ్రీ దేవులపల్లి ప్రకటన

([illegible])

[illegible]

ప్రత్యేక పోలీసుదళాల ఏర్పాటు

[illegible]

భూసంస్కరణల వారోత్సవంలో వ్యక్తమైన ప్రజావాంఛ

గమనించాలని ప్రభుత్వానికి రాష్ట్ర రైతుసంఘ కార్యవర్గం విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 8
"భూస్వాములు చేసిన బినామీ పంపకాలు, అక్రమ అన్యాక్రాంతాలు రద్దుచేసి రు 3600/- ల నికరాదాయం వచ్చే కమతాన్ని గరిష్ఠ పరిమితిగా నిర్ణయించాలని, ... భూసంస్కరణలవారోత్సవ సందర్భంలో లక్షలాది ప్రజానీకం ప్రకటించారు. ... నించాలని విజ్ఞప్తి చేస్తున్నాం ... ఈ కార్యక్రమం ప్రభుత్వాన్ని ... కోరుతోంది.

... ఈ కోర్కెలను యీ శాసనసభలోనే సక్రమ వ్యవసాయ సంస్కరణలను సత్వరం అమలు జరపాలని లక్షలాది ప్రజానీకం ఈ వారోత్సవ సందర్భంలో ప్రకటించారు. ఈ ప్రజావాణిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గమ...

విద్యుచ్ఛక్తి విచారణ

ఇవి ప్రథమ కర్తవ్యమే

ప్రాజెక్టు ప్రాంతాలలోని బంజర్లు

పంజాబు రైతుల సత్యాగ్రహ పోరాటం

పంజాబు రైతుల సత్యాగ్రహ పోరాటం ... పంజాబు రాష్ట్ర ప్రభుత్వం సత్యాగ్రహులపై అవలంబిస్తున్న దమననీతిని ఖండిస్తూ కార్యవర్గం తీర్మానించింది.

కృష్ణలో కలిసిపోయిన మెట్టభూమిపై పన్నులు!

రేపల్లె తాలూకా రైతుసంఘం విమర్శ

రేపల్లె, మార్చి 6
రేపల్లె తాలూకా ... గ్రామాలకు చెందిన సుమారు 600 ల ఎకరాల మెట్టభూమి కృష్ణలో కలిసి పోయింది. ...

... అమరవీరుల స్మారకసభ

రేడియో

మంగళవారం, మార్చి 10

విజయవాడ

ఉదయము: 6-30 శుభోదయము; 6-40 భక్తిరంజని; 7-0 (తె. వా); 7-15 టి. ఆర్. సుబ్రహ్మణ్యం; 7-45 సంగీతశిక్షణ; మధ్యాహ్నం: 12-30 డి. సూర్యప్రభ: వయొలిన్; 1-0 కార్మికులకు; 1-30 శాస్త్రీయసంగీతం; 1-50 (తె. వా); 3-0 మా. పా. విద్యార్థులు; 3-30 శ్రోతలు కోరిన పాటలు; 3-45 ఉ. పా. విద్యార్థులకు (హైదరాబాద్ ఎ నుండి రిలే); సాయంత్రము: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థులకు; 7-30 సాహిత్య సంధిని: కథానిక (హైదరాబాద్ ఎ నుండి రిలే); 7-45 వీణపై రాగప్రస్తారము; 8-0 డి. సూర్యప్రభ: వయొలిన్; 8-30 లలితసంగీతం; 9-15 జావళీలు; 9-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం; 10-0 టి. ఆర్. సుబ్రహ్మణ్యం; 10-30 సమాప్తి.

హైదరాబాద్ - బి

ఉదయం: 6-30 సుప్రభాత్; మధ్యాహ్నం: హిందూస్థానీ శాస్త్రీయ సంగీతం; 2-10 శరాబ్ ... నిలయ విద్వాంసుడు; 2-20 ఎస్. ఎస్. రాజు; 2-50 వాద్యసంగీతం: వయొలిన్; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థులకు; 7-30 విజయవాడకేంద్రం; 7-45 రాష్ట్రవార్తా విశేషాలు; 8-0 శ్రోతలు కోరిన పాటలు; 9-15 శాస్త్రీయ సంగీతము; 9-30 రేడియో నాటిక (హిందీ); 10-30 సమాప్తి

వ్యాపారపంటలపై పన్ను

విస్తృత ప్రచారం

కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన గ్రామసీమలలో సభలు

తిరుపతి, ఫిబ్రవరి 28
తిరుపతి తాలూకా ... గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన ఫిబ్రవరి 18 వ తేదీ బహిరంగసభ జరిగింది. చుట్టుపట్ల గ్రామాల నుండికూడ ప్రజలు వచ్చారు.

... 12 సంవత్సరాలు అయినప్పటికి ... భూసమస్యగాని ... పరిష్కరించలేకపోయింది అన్నారు.

బిస్సూరు

పందనేరు

కంతేరు

కొడవల్లూరు

సభలు — సమావేశాలు

వరంగల్లుజిల్లా తృతీయ కమ్యూనిస్టు మహాసభకు సన్నాహాలు

వరంగల్లు, మార్చి 8
వరంగల్లుజిల్లా తృతీయ కమ్యూనిస్టు మహాసభ మార్చి 13, 14, 15 తేదీలలో ...

ప్రకటన

పెండ్లిండ్ల సీజన్‌లో పుణ్యవార్త



సత్యాన్ని కప్పిపెట్టి భారత ప్రభుత్వానికి అమెరికా హామీలు

రాజ్యసభలో ప్రధాని ప్రసంగం

న్యూఢిల్లీ, మార్చి 6

ఒక్క కమ్యూనిస్టు దేశాలనుండి మాత్రమే కాకుండా, ఏ వైపునుండి దురాక్రమణ జరిగినా సరే అమెరికా పాకిస్థాన్‌కి వెంటనే సైనికంగా తోడ్పడుతుందని కొత్త పాక్–అమెరికా సైనిక ఒడంబడిక హామీ ఇచ్చినట్లు పాక్ విదేశాంగ మంత్రి చేసిన ప్రకటన, అమెరికా ప్రభుత్వం తనకిచ్చిన హామీలకు అనుగుణంగా లేదని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో స్పష్టం చేశారు.

పాక్ విదేశాంగ మంత్రి చేసిన ప్రకటనను రాజ్యసభలో కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ భూపేశ్ గుప్త ప్రధాని దృష్టికి తెచ్చి, దానిని గురించి వారి అభిప్రాయాన్ని అడిగారు.

[illegible]

శ్రీ గుప్త ప్రతిపాదన

[illegible]

ప్రధాని వివరణ

[illegible]

భూమిశిస్తులో పంచాయితీలవాటా యివ్వకపోవడం శోచనీయం

శాసనసభలో శ్రీ ఆరుట్ల లక్ష్మీ నరసింహారెడ్డి విమర్శ

(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాదు, మార్చి 6

భూమి శిస్తులో నూటికి 15 వంతులు పంచాయితీలకు యివ్వాలని తెలంగాణా పంచాయితీల చట్టంలో ఉన్న స్పష్టమైన నిబంధన ఉండగా, ప్రభుత్వం దానిని అమలుజరపకపోవడం చాలా శోచనీయమని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఆరుట్ల లక్ష్మీ నరసింహారెడ్డిగారు నిన్న శాసనసభలో బడ్జెటుపై మాట్లాడుతూ అన్నారు.

ఈ సంవత్సరం తెలంగాణా పంచాయితీలకు [illegible] రు. 9.6 లక్షలనుండి వచ్చే ఏటికి రు. 6.22 లక్షలకు తగ్గించివేశారని ఆయన పేర్కొన్నారు. ఈనాడు బాధ్యత కల పంచాయితీలు అవసరంగా ఏర్పడుతున్న స్థితిలో ఈ విధంగా తగ్గించడం శోచనీయమన్నారు.

[illegible]

శ్రీ కొల్లా వెంకయ్య ప్రసంగం

[illegible]

నాగపూర్ తీర్మానాలకే కాంగ్రెస్ కట్టుబడి వుంటుంది

ఢిల్లీ పత్రికా గోష్ఠిలో ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 6

నాగపూర్ కాంగ్రెసు తీర్మానాలను వ్యతిరేకించేవారు "అంతర్యుద్ధం, రక్తపాతం" అనే మాటలను వర్ణించడం కేవలం హాస్యాస్పదమని, నాగపూర్ తీర్మానాలను అమలు జరిపేందుకే కాంగ్రెసు పార్టీగానూ, ప్రభుత్వంగానూ కృతనిశ్చయమై వుందని ప్రధాని నెహ్రూ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో స్పష్టం చేశారు.

[illegible]

అఖిలపక్ష సహకారం

[illegible]

అదనపు భూముల పంపకం కమ్యూనిస్టుల సూచనలు

[illegible]

దేవులపల్లి ప్రకటన

(2వ పేజీ తరువాయి)

[illegible]

కాంగ్రెసు వారులూ, తమ దుష్ప్రచారాన్ని, [illegible] మానుకొని తాము ప్రజలకు చేసిన, చేస్తున్న సేవపై ఆధారపడి ఎన్నికల్లో పాల్గొంటే ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరగడానికి, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును ఉపయోగించుకోడానికి అవకాశముంటుంది. ప్రజాస్వామ్యంపై విశ్వాసమున్న ప్రతి రాజకీయ పార్టీయొక్క కర్తవ్యమిది. కమ్యూనిస్టు పార్టీ చేస్తున్న పనికూడా ఇదే. కాంగ్రెసు వారులు ఇకనైనా తమ వైఖరిని మార్చుకొనవలసినదిగా కోరుతున్నాను.

ప్రజలు కాంగ్రెసువారుల దుష్ప్రచారాన్ని నమ్మకూడదనీ, వారు జరిపే హింసాత్మక చర్యలకు భయపడకూడదనీ కోరుతున్నాను.

విళంబినామ సంవత్సర
చాంద్రమాన మాఘమాసం
బహుళ అమావాస్య మ. 3-37
శతభిషం ఉ. 6-31

[illegible]